# 435

"మీ తలలెత్తుకొనుడి మీ విడుదల సమీపించుచున్నది" లూకా 21:28

పల్లవి:అదిగో వచ్చునదెవరో చూడుమా - మహిమ గలిగిన మన యేసే
మీ కన్నులెత్తి చూడుమా - క్రీస్తు ప్రభావముతో వచ్చుచుండెన్

1. మేఘారూఢుడై వచ్చుచున్నాడు. - కంపించెను ఆకాశమెల్ల
వీణె వాయింప దూతల్ పాడంగ-పెండ్లి కుమారుండై వచ్చుచుండెన్ ॥అదిగో॥

2. సూర్యచంద్రులు అదృశ్యులైరి - మృతులెవ్వరులేరు అచ్చట
అందరు భయపడి వణకుచున్నారు-తీర్పుచేయ క్రీస్తు వచ్చుచుండెన్ ॥అదిగో॥

3. గతించును మనమున్న లోకము - నూతన లోక మొకటి కలుగును
నూతన మగును జగమంతయును -క్రీస్తు రాజ్యమేల వచ్చుచుండెన్ ॥అదిగో॥

4. ముండ్ల మకుటము నింకలేదు - మహిమ కిరీటము ధరించెను
అలంకారముతో అందమైయున్న-పెండ్లి కుమార్తెకై వచ్చుచుండెన్ ॥అదిగో॥